https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

శనివారం | 09-03- 2024 సంపుటి: 14 , సంచిక: 337, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nalgonda,Mulugu,Shadnagar,Yadadri,Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com



ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526




## 'భవిష్యత్తును ఊహించగలను'

### జాతీయ పురస్కారాల ప్రదానంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

దిల్లీ: ''నా విజయ రహస్యం ఏమిటని చాలా మంది అడుగుతుంటారు. వారందరికీ నేను సమాధానం చెప్పను. ఎక్కడైనా రెస్టారెంట్ యజమాని తన వంటశాలను చూపిస్తాడా? నాపై ఈశ్వరుడి కృప ఉంది. భవిష్యత్తులో జరగబోయేదానిని నేను ముందే ఊహించ గలను'' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన 'నేషనల్ క్రియేటర్స్' (జాతీయ సృష్టికర్తల) పురస్కారాలను విజేతలకు శుక్రవారం దిల్లీలోని భారత మండపంలో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో గెలిచేది తామేనని, వచ్చే ఏడాది శివరాత్రికి కూడా ఈ అవార్డులను తానే అందిస్తానని ధీమా వ్యక్తంచేశారు. 'కంటెంట్ క్రియేటర్లు' మన దేశానికి డిజిటల్ రంగంలో రాయబారులని చెప్పారు. ''దేశ సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వంపై ప్రపంచానికి సృజనాత్మకంగా చాటిచెప్పడానికి 'క్రియేట్ ఆన్ ఇండియా' ఉద్యమాన్ని ప్రారంభించాలి. మీరు రూపొందించే అంశాలతో మీకే కాకుండా దేశానికీ భారీగా లైక్‌లు రావాలి. ఐరాస భాషలైన జర్మన్, ఫ్రెంచ్, స్పానిష్ తదితరాల్లోనూ మీరు సమర్పణలు చేయగలగాలి'' అని మోదీ పేర్కొన్నారు.



### ఎంఐఎంతో కలిసి హైదరాబాద్‌ను

# అభివృద్ధి చేస్తాం

- హైదరాబాద్ అభివృద్ధి బాధ్యత నాదే
-గల్లీ గల్లీనీ డెవలప్ చేస్తాం.
- ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ
-నగర ప్రగతికి 2050 వైబ్రంట్ మాస్టర్ ప్లాన్
-చంచల్‌గూడ జైలును తరలించి..
కేజీ టు పీజీ విద్యాసంస్థలు
-చాంద్రాయణగుట్టలో అతిపెద్ద మెట్రోరైలు జంక్షన్
-రోడ్ల విస్తరణకు రూ.120 కోట్లడిగితే రూ.200 కోట్లు ఇచ్చాం
-పాతబస్తీ మెట్రోరైలు పనుల శంకుస్థాపనలో సీఎం రేవంత్
-గోల్కొండలో మైనారిటీ గురుకులాన్ని ప్రారంభించిన సీఎం

### రేవంత్‌రెడ్డి పట్టుదలతో ఈ స్థాయికి వచ్చారు: ఎంపీ అసదుద్దీన్

హైదరాబాద్, మార్చి 8(ప్రజాకలం ప్రతినిధి):

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగర అభివృద్ధి పూర్తి బాధ్యతను తాను తీసుకుంటానని, అందుకే పురపాలకశాఖను తన



దగ్గరే పెట్టుకున్నానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం '2050 వైబ్రంట్ మాస్టర్ ప్లాన్'ను తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. శుక్రవారం ఫలక్‌నుమా సమీపంలోని ఫరూక్‌నగర్ బస్ డిపో వద్ద పాతబస్తీ మెట్రోరైలు ప్రాజెక్టు విస్తరణ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇది ఓల్డ్‌సిటీ కాదు ఒరిజినల్ సిటీ. అసలు హైదరాబాదంటే ఇదే' అని వ్యాఖ్యానించారు. కులీకుతుబ్‌షాల నుంచి నిజాం వరకు నగరాన్ని అభివృద్ధి చేసి అంతర్జాతీయంగా పేరు తీసుకువచ్చారని, దాన్ని కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు.

తరువాయి 2వ పేజీలో...



# ఓం.. శివోహం..

- కన్నులపండువగా మహాశివరాత్రి
- జిల్లా వ్యాప్తంగా శివాలయాల్లో భక్తుల రద్దీ
- ఈసుగాం, వాంకిడిలో ఆలయాలకు పోటెత్తిన జనం
- పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే హరీష్‌బాబు దంపతులు
- జాతరకు ప్రత్యేక బస్సులు
- మొక్కులు తీర్చుకున్న అధికారులు ప్రజాప్రతినిధులు

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 8(ప్రజాకలం ప్రతినిధి):

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లాలోని శివాలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. ఉదయం 5గంటల నుంచి ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు ప్రారంభించారు. శివుని దర్శనం చేసుకోవడానికి అయన కటాక్షం పొందడానికి ప్రతి ఆలయంలో వందలాది సంఖ్యలో భక్తులు బారులు తీరారు. జిల్లా కేంద్రంలోని సందీప్‌నగర్‌లో గల శివాలయంలో శివకల్యాణం కన్నుల పండువగా జరిగింది. ప్రజలు పెద్దఎత్తున శివ కల్యాణానికి హాజరయ్యారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రధానవీధుల గుండా ఉత్సవవిగ్రహాల భారీర్యాలీ నిర్వహించారు. అలాగే పెద్దవాగు ఒడ్డున గల బాలేశ్వర ఆలయం కూడా భక్తులతో కిటకిటలాడింది. మండలంలోని చిర్రకుంట, బూర్గుడ, గుండి గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చిర్రకుంట, బూర్గుడ శివాలయాలలో శివకల్యాణం, పల్లకీ ఊరేగింపు, రథోత్సవం అలరించింది. బూర్గుడ, గుండి శివాలయాల వద్ద అన్నదానం నిర్వహించారు.

తరువాయి 2వ పేజీలో...




# ఎంఐఎంతో కలిసి హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తాం: రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి...

2004–14 మధ్యన కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి నీళ్లతో పాటు మెట్రోరైలు కూడా వచ్చిందని సీఎం గుర్తు చేశారు. హైదరాబాద్ అభివృద్ధికి సిద్ధం చేస్తున్న '2050 వైబ్రెంట్ మాస్టర్ ప్లాన్'లో భాగంగా అక్బరుద్దీన్‌తో కలసి లండన్ నగరాన్ని సందర్శించానని తెలిపారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నామని, గుజరాత్‌లో సబర్మతీ నదీ తీరప్రాంతం అభివృద్ధికి ప్రధాని మోదీ పెద్ద ఎత్తున నిధులిచ్చారని, అలాగే మూసీ కోసం కూడా నిధులివ్వాలని ప్రధానిని కోరినట్లు సీఎం తెలిపారు. గండిపేట నుంచి 55 కి.మీ.ల మేర మూసీ నది అభివృద్ధిని ప్రజలు చూస్తారని చెప్పారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్లేవారి కోసం మైట్రోరైలు చాలా అవసరమని సీఎం అభిప్రాయపడ్డారు.

'జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంత వాసులు ఎయిర్‌పోర్టుకు మెట్రోలో వెళ్లరు. కారులోనే వెళ్తారు. వారికి ఎయిర్‌పోర్టు దాకా మెట్రో అవసరం లేదు. కానీ, పాతబస్తీ నుంచి ఎయిర్‌పోర్టుకు వెళ్లాలనుకునే వారు సాధారణంగా కారులో వెళ్లరు. వారికి వీడ్కోలు పలకటానికి వెళ్లేవారితో కలిపి అందరికీ కారు కూడా సరిపోదు. అందుకే ఈ ప్రాంతం నుంచి మెట్రోరైలు వేస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలియజేశారు. మెట్రో వల్ల పాతబస్తీ నుంచి ఎయిర్‌పోర్టుకు వెళ్లి రావటం సులభమవుతుందని, వచ్చే నాలుగేళ్లలో పాతబస్తీ మెట్రో రైలు విస్తరణను పూర్తి చేస్తామని, చాంద్రాయణగుట్ట క్రాస్‌రోడ్‌లో అతిపెద్ద మెట్రో జంక్షన్‌ను ఏర్పాటు చేస్తామని సీఎం వెల్లడించారు. పాతబస్తీలో రోడ్ల విస్తరణకు రూ.120 కోట్లు కావాలని ఎంపీ అసదుద్దీన్ తన దృష్టికి తీసుకొస్తే.. అధికారులతో మాట్లాడి వెంటనే రూ.200 కోట్లు విడుదల చేశామని, జీవోలు కూడా వెలువరించామని తెలిపారు. మీరాలం బ్రిడ్జి కోసం నిధులు కావాలంటే మంజూరు చేశామన్నారు. చంచల్‌గూడ జైలును వేరే ప్రాంతానికి తరలించి, ప్రస్తుతం జైలు ఉన్న ప్రదేశంలో కేజీ టూ పీజీ వరకు విద్యాసంస్థల్ని నెలకొల్పుతామని రేవంత్‌రెడ్డి హామీనిచ్చారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెసదేనన్నారు. రాబోయే పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, హైదరాబాద్‌లోని గల్లీగల్లీ అభివృద్ధి బాధ్యత తనదేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అందుకోసం ఎన్ని నిధులైనా వెచ్చిస్తామని, అవసరమైతే కేంద్రాన్ని నిధులు అడుగుతామని, పాతబస్తీని ఎంఐఎంతో కలిసి అభివృద్ధి చేస్తామని సీఎం తెలిపారు.

11న మణుగూరుకు సీఎం

మణుగూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని మణుగూరు పట్టణానికి సీఎం రేవంత్‌రెడ్డి ఈనెల 11వ తేదీన రానున్నట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. సీఎం పర్యటనను పురస్కరించుకుని ముత్యాలమ్మ నగర్‌లో రెండు కొత్త హెలీప్యాడ్‌లను ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన జరిపారు.



రేవంత్‌రెడ్డి పట్టుదలతో ఈ స్థాయికి వచ్చారు: ఎంపీ అసదుద్దీన్

ఎంపీ అసదుద్దీన్ మాట్లాడుతూ... "హైదరాబాద్‌కు గుండెలాంటి పాతబస్తీకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి స్వాగతం. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తారని ఆశిస్తున్నాం. మీ చేతుల్లో ఐదేళ్లు అధికారం ఉంటుంది. అభివృద్ధికి మేం సహకరిస్తాం. రేవంత్‌రెడ్డి చాలా పట్టుదలతో ఈ స్థాయికి వచ్చారు. తెలంగాణలో ప్రజలు కలిసిమెలిసి జీవిస్తున్నారు. కొన్ని శక్తులు విధ్వంసానికి కుట్రలు పన్నుతున్నాయి.. వాటిని అడ్డుకోవాలి. రాష్ట్రాన్ని శాంతియుతంగా ముందుకు తీసుకెళ్లాలి. పాతబస్తీలో అభివృద్ధి పనుల కోసం సీఎంను కలవగానే రూ.120 కోట్లు విడుదల చేశారు. మూసీ నది అభివృద్ధికి మా పార్టీ సహకరిస్తుంది" అని పేర్కొన్నారు. అంతకుముందు సభలో కాంగ్రెస్, ఎంఐఎంకు మద్దతుగా మహిళలు పోటా పోటీ నినాదాలు చేశారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల తొలి జాబితా విడుదల

దిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తొలి జాబితా విడుదలైంది. 39 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటించారు.

రాహుల్ గాంధీ మరోసారి సిటింగ్ స్థానం వయనాడ్ నుంచి పోటీ చేయనున్నారు. తెలంగాణలో మొత్తం 17 ఎంపీ స్థానాలు ఉండగా.. ప్రస్తుతం 4 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. జహీరాబాద్ – సురేశ్ కుమార్ షేట్కర్, నల్గొండ – కుందూరు రఘువీర్‌రెడ్డి, మహబూబ్‌నగర్– చల్లా వంశీచందర్‌రెడ్డి, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్‌లను అభ్యర్థులుగా అధిష్ఠానం ఖరారు చేసింది. తొలి జాబితాలో ఉన్న 39మందిలో 15మంది జనరల్.. 24 మంది ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ/మైనార్టీ కేటగిరీకి చెందినవారు ఉన్నట్లు వేణుగోపాల్ తెలిపారు. తొలి జాబితాలో 12 మంది అభ్యర్థులు 50 ఏళ్ల లోపువారే ఉన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా తొలి ఇదే..



ఛత్తీస్‌గఢ్
జంజ్‌గిర్–చంపా (ఎస్సీ) – డా.శివకుమార్ దహోరియా
కోర్బా – జ్యోత్స్న మహంత్
రాజ్‌నందగావ్ – భూపేశ్‌బఘేల్
దుర్గ్ – రాజేంద్ర సాహూ
రాయ్‌పూర్ – వికాస్ ఉపాధ్యాయ్
మహాసముంద్ – తమ్రధ్వజ్ సాహూ
కర్ణాటక
బిజాపూర్ (ఎస్సీ) – హెచ్.ఆర్.అల్గుర్ (రాజు)
హావేరి – ఆనందస్వామి
శివమొగ్గ – గీతా శివరాజ్‌కుమార్
హసన్ – శ్రేయస్ పటేల్
తుమకూరు – ఎన్.పి.ముద్ద హనుమెగౌడ
మండ్య – వెంకటరామెగౌడ (స్టార్ చంద్రు)
బెంగళూరు (రూరల్) – డీకే సురేష్
కేరళ
కాసర్‌గోడ్ – రాజ్‌మోహన్ ఉన్నితన్
కన్నూరు – కె. సుధాకరన్
వడకర – షఫీ పరంబిల్
వయనాడ్ – రాహుల్ గాంధీ
కోలికోడ్ – ఎం.కె. రాఘవన్
పాలక్కడ్ – వీకే శ్రీకందన్
అలతూర్ (ఎస్సీ) – రమ్య హరిదాస్
త్రిశ్శూరు – కె.మురళీధరన్
చలకుడి – బెన్నీ బెహనన్
ఎర్నాకుళం – హిబి ఇడెన్
ఇడుక్కి – డీన్ కురియాకోసె
అళప్పుజ – కేసీ వేణుగోపాల్
మావెలిక్కర (ఎస్సీ) – కోడికున్నిల్ సురేష్
పతనంథిట్ట – ఆంటో ఆంటోనీ
అట్టింగల్ – అదూర్ ప్రకాశ్
తిరువనంతపురం – డా. శశిథరూర్
లక్షద్వీప్‌జి
లక్షద్వీప్ (ఎస్టీ) – మహ్మద్ హమ్‌దుల్లా సయీద్
మేఘాలయాజి
షిల్లాంగ్ (ఎస్టీ) – విన్సెంట్ హెచ్. పాల
తురా (ఎస్టీ) – సాలెంగ్ ఎ.సంగ్మ
నాగాలాండ్
నాగాలాండ్ – ఎస్.సుపోంగమెరెన్ జమీర్
సిక్కిం
సిక్కిం– గోపాల్ ఛెత్రి
తెలంగాణ
జహీరాబాద్ – సురేష్ కుమార్ షెట్కర్
నల్గొండ – రఘువీర్ కుందూరు
మహబూబ్‌నగర్ – చల్లా వంశీచంద్ రెడ్డి
మహబూబాబాద్ (ఎస్టీ) – బలరాం నాయక్
త్రిపురజి
త్రిపుర వెస్ట్ – ఆశిష్ కుమార్ సాహా

# నా పేరు చెప్పినా విల్లాలు కూల్చేస్తావా?

## తహసీల్దార్‌ను బెదిరించిన భారాస నేత



హైదరాబాద్: నగర శివారులోని నార్సింగి పోలీసు స్టేషన్‌లో భారాస నేతపై కేసు నమోదైంది. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్నాంపూర్ పెద్దచెరువు (ఇబ్రహీంబాగ్ చెరువు) బఫర్ జోన్‌లో వెలసిన అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు కొరడా ఝుళిపించాయి.

చెరువు ఆక్రమణలపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశాల మేరకు భారీ పోలీసు బందోబస్తు మధ్య గురువారం కూల్చివేతలు చేపట్టారు. బఫర్ జోన్‌లో ఉన్న విల్లాలతో పాటు పిల్లర్లు, విల్లాల చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడను ప్రొక్లెయిన్లతో కూల్చివేశారు. ఈక్రమంలో భారాస నేత పల్లపు గోవర్ధన్‌తో పాటు అతని అనుచరులు రెవెన్యూ సిబ్బందిపై రాళ్లు రువ్వేందుకు ప్రయత్నించారు. "ఎంత ధైర్యం. నా పేరు చెప్పినా వినకుండా విల్లాలను కూల్చివేస్తావా?'' అంటూ గోవర్ధన్ ఏకంగా గండిపేట్ తహసీల్దార్ ఛాంబర్‌లో కూర్చొని ఎమ్మార్వో శ్రీనివాస్‌రెడ్డిని బెదిరించారు. తహసీల్దార్ ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు అతనిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఓం.. శివోహం..

మొదటి పేజీ తరువాయి...

గుండి గ్రామంలోని శివాలయంలో శివరాత్రి వేడుకలను పురష్కరించుకొని నిర్వహించిన లక్కీడ్రాలో మొదటి బహుమతి స్కూటీని వాంకిడి మండలకేంద్రానికి చెందిన జవాజీసురేష్ గెలు పొందారు. ఆసిఫాబాద్ ఆర్టీసీ డీపో ఆధ్వర్యంలో వాంకిడి, కాగజ్‌నగర్, రెబ్బెన మండల కేంద్రాలలో జరిగే శివరాత్రి వేడుకలకు ప్రత్యేక బస్సులు నడిపారు. అయా కార్యక్రమాల్లో ఎంపీపీ మల్లిఖార్జున్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు చిలూవేరి వెంకన్న, గాదవేణి మల్లేష్, మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

వాంకిడి: మండల కేంద్రంలోని చికిలి నదీ తీరాన గల శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు కన్నులపండువగా జరిగాయి. వాంకిడి మండలం నుంచే కాకుండా ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, మహారాష్ట్ర సరిహద్దులోని రాజురా, లక్కడకోట్, దేవాడ, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి శివకేశవుని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. శివాలయ ప్రాంగణంలో నిర్వహించిన జాతరకు వివిధ ప్రాంతాల నుంచి జనం పోటెత్తడంతో ఆలయ ప్రాంగణం జనసంద్రమైంది. మధ్యాహ్నం పెద్దసంఖ్యలో భక్తులు హాజరుకావడంతో శివకేశవులను దర్శించేందుకు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయకమిటీ ఆధ్వర్యంలో సదుపాయాలు కల్పించారు. బీజేవైఎం ఆధ్వర్యంలో భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. సాయంత్రం 5గంటలకు నిర్వహించిన రథోత్సవాన్ని భక్తిశ్రద్దలతో జరిపారు. ఎస్పీ సురేష్‌కుమార్, డీఎస్పీ సదయ్య, వాంకిడి జడ్పీటీసీ అజయ్‌కుమార్ ఎంపీపీ ముండె విమలాబాయి. వాంకిడి సీఐ శ్రీనివాస్, వాంకిడి, కెరమెరి ఎస్సైలు సాగర్, విజయ్‌కుమార్, ఆలయ కమిటీ ఛైర్మన్ గాదే ప్రవీణ్ ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ శ్రీనివాస్, ఎస్సై సాగర్ ఆధ్వర్యంలో భారీ పోలిసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ పట్టణం, మండలంలో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు ఉదయమే మొక్కులు తీర్చుకునేందుకు వచ్చారు. ఈసుగాం శివమల్లన్న ఆలయంలో ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు దంపతులు పూజలు చేసేందుకు వచ్చారు. ఆలయ కమిటీ వారు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శివలింగానికి పూజలను చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు. ఎస్పీ సురేష్ కుమార్ ఏర్పాట్లపై ఆరా తీశారు. శివమల్లన్న స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కాగజ్‌నగర్ మున్సిపాల్టీతో పాటు సిర్పూరు(టి), కౌటాల, బెజ్జూరు, ఆసిఫాబాద్, రెబ్బెన, భీమిని, దహెగాం మండలాలకు చెందిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కోనప్ప జడ్పీ ఛైర్మన్ కోనేరు కృష్ణారావు, నాయకులు, కార్యకర్తలు భక్తులకు అన్న దానం చేశారు. కాంగ్రెస్‌పార్టీ నాయకుడు రావి శ్రీనివాస్ తాగునీటిని పంపిణీ చేశారు. పలు స్వచ్ఛందసంస్థల ఆధ్వర్యంలో భక్తులకు పండ్లు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు. కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

మాజీ ఎమ్మెల్యే కోనప్ప పూజలు

ఈసుగాం శివమల్లన్న ఆలయంలో శుక్రవారం సాయంత్రం మాజీఎమ్మెల్యే కోనప్ప పూజలు నిర్వహించారు. శివలింగానికి క్షీరాభిషేకం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఆయన వెంట సతీమణి రమాదేవి, కార్యకర్తలు ఉన్నారు.

బెజ్జూరు: మండలంలోని రంగనాయక శివాలయం, హనుమాన్, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో జాతర ఘనంగా ప్రారంభమైంది. జాతరలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచారసభ, శక్తిడైరీఆధ్వర్యంలో సుధాకర్ గౌడ్, వెంకటరమణ, రవికాంత్, శ్రీనివాస్, సురేష్ మజ్జిగ పంపిణీ చేశారు, కాగజ్‌నగర పట్టణానికి చెందిన వ్యాపారి మంగిలాల్ అసవా ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ చేశారు. అందుగులగూడ శివమల్లన్న గుట్ట వద్ద ఆలయకమిటీ ఆధ్వర్యంలో అయిదు జంటలకు వివాహాలు జరిపించారు. భక్తులకు మజ్జిగ, పులిహార పంపిణీ చేశారు.

సిర్పూర్(యు): మండలకేంద్రంలోని మహదేవ్ ఆల యం భక్తులతో కిటకిటలాడింది. మహగాంలో భజనలు, కీర్తనలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు వినిపించారు. అదే విధం గా మహగాం గురుదేవ్ ఆశ్రమం ఆధ్వర్యంలో శనివారం ఉచిత సామూహికవివాహాలు నిర్వహించనున్నామని నిర్వా హకులు తెలిపారు.

సిర్పూర్(టి): మండలకేంద్రంలోని శివాలయంలో తెల్లవారు జామునుంచే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగేబాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో, టోంకిని సిద్ధి హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోడ్సా పెన్‌గంగా వద్ద పుణ్య స్నానాలు ఆచరించారు. ఉపవాస దీక్షలు పాటించారు.

రెబ్బెన: మండల కేంద్రంలో శివరాత్రి పండుగను భక్తులు ఘనంగా నిర్వహించారు. నంబాలలోని దుర్గాపూర్ శివాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాలతోపాటు తాండూరు, ఆసిఫాబాద్, మంచిర్యాల, బెల్లంపల్లి నుంచి భక్తులు అధికసంఖ్యలో వచ్చారు. భక్తుల సౌకర్యార్థం జాతర కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

చింతలమానేపల్లి: మండలంలోని కర్జవెల్లి ముసలమ్మ గుట్ట శివాలయం శుక్రవారం భక్తుల శివనామస్మరణతో మార్మోగింది. ఉదయం నుంచే భక్తులు శివాలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ధ్వజారోహణ, శివలింగానికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. శివపల్లి అటవీప్రాంతంలో ఉన్న శివాలయంలో భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. కర్జవెల్లి శివాలయంలో క్రియేటింగ్ స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు మంచినీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

కౌటాల: మండలంలో తాట్‌పల్లి, తుమ్మిడిహెట్టి, సదాశివపేట శివాలయం, కంకాలమ్మ ఆలయాల్లో ఘనంగా శివరాత్రి ఉత్సవాలను నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తూ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే మండలానికి ఆనుకునిఉన్న ప్రాణహిత, పెన్‌గంగానదుల్లో పుణ్యస్నానాలు ఆచరిం చారు. ముఖ్యంగా తాట్‌పల్లి వద్ద నది మధ్యలో గల కుల్తా (దీపం)లో ఆలయం ఉండడంతో తెలంగాణ, మహారాష్ట్రల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నది పరివాహకప్రాంతం కావడంతో కౌటాల సీఐ సాదిక్ పాషా, ఎస్సై మధుకర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. అనంతరం శివపార్వతుల కల్యాణం జరిపించారు.

జైనూర్: మండల పరిధిలోగల పట్నాపూర్ సిద్ధేశ్వర్ సంస్థాన్‌లో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలు వైభవంగా ప్రారంభ మయ్యాయి. తొలుత సద్గురు పూలాజీబాబా సతీమణి ఇంగ్లే ద్రుపదబాయి, బాబా తనయుడు ఇంగ్లే కేశవ్‌రావ్, వామన్‌రావ్ ఇంగ్లే, మాజీఎంపీ రాథోడ్‌రమేష్ జెండాకు ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం తెలంగాణతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు పదినిమిషాల పాటు ధ్యానం చేశారు. సుమారు 6వేలమంది భక్తులు హాజరు కాగా చివరిరోజు శనివారం సుమారు 10వేల మంది భక్తులు రావచ్చని సిద్ధేశ్వర్ సంస్థాన్ ఛైర్మన్ కేశవ్‌రావ్ ఇంగ్లే తెలిపారు. కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ ఛైర్మన్ గంద్రత ఈశ్వర్, కరీంనగర్ డీటీడీవో గంగారాం, విద్యుత్ ఉన్నతాధికారి శేవరావ్, గ్రామపటేల్, మాగాడె రంగారావ్, మాగాడె దాదరావ్, కార్యదర్శి డుక్రె సుభాష్, ఆడె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి పల్లకీ ఊరేగింపు

కెరమెరి: మండలకేంద్రంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించే వెంకటేశ్వర స్వామి పల్లకీ ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయంలో మొదలైన శోభాయాత్ర నెహ్రూనగర్‌లోని బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయం వరకు కొనసాగింది. దారిపొడవున భాజాభజంత్రీలతో సందడినెలకొంది. మహిళలు మంగళహారతులతో శోభయాత్రకు స్వాగతం పలికారు. అలాగే స్థానిక శివాయలంలో సైతం శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అలాగే గోయగాం, అనార్‌పల్లి గ్రామాల్లో శివాలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టి అన్నదానం చేశారు.

దహెగాం: మండలంలోని అయినం, కుంచవెల్లి, లగ్గాం, దహెగాం గ్రామాలతోపాటు పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో రుద్రాభిషేకం, ప్రత్యేకపూజలు, శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. అలాగే శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉపవాసదీక్షలు ఇంటి ముందర అఖండ దీపాన్ని వెలిగించి జాగరణ చేశారు.

సిరిసిల్ల :బోళాశంకురుడి అనుగ్రహం పొందాలంటే భక్తితో శివలింగంపై చెంబు నీళ్లు అభిషేకిస్తే ఆదిదేవుడి అనుగ్రహం పొందవచ్చని పురాణాలు చెబుతున్నాయి. అందుకే శివయ్యను అభిషేక ప్రియుడిగా కొలుస్తారు. అడిగినవారికి అడిగినంత ఇచ్చే బోళా శంకరుడు.. గరళాన్ని మింగి లోకాలకు అమృతాన్ని పంచిన నీలకంఠుడు పరమశివుడు. మాఘమాసం శుక్లపక్షం చతుర్దశి రోజున మహాశివరాత్రి పండుగను జరుపుకుంటారు. ఆ రోజు అర్ధరాత్రివేళను శివలింగోద్భవ కాలమని శాస్త్రం చెబుతోంది. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని మహదానందంగా జరుపుకోవడానికి రాజన్నసిరిసిల్ల జిల్లాలోని శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. వేములవాడ రాజరాజేశ్వరస్వామి క్షేత్రంలో గురువారం నుంచే బోలాశంకురుడి మహాశివరాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి. దక్షిణకాశీగా పిలుచుకునే వేములవాడ రాజరాజేశ్వరస్వామి క్షేత్రంలో జనజాతర మొదలకాగా జిల్లా కేంద్రంలోని పురాతన శివాలయాలతోపాటు మండలాల్లోని దేవాలయాల్లో శివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు చేశారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం సాయంత్రం నుంచి వేడుకలు మొదలయ్యాయి. దేవస్థానం మైదానంలో శివార్చన కార్యక్రమాలతోపాటు రాత్రి తిరుమల తిరుపతి దేవస్థానంతోపాటు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామివారికి పట్టు వస్త్రాలను సమ్మపంచనున్నారు. రాత్రి 9 గంటల నుంచి నిశిపూజతోపాటు భక్తులకు లఘుదర్శనం, కోడెమొక్కులతో వేడుకల సందడి మొదలైంది. శుక్రవారం మహాశివరాత్రిని ఘనంగా జరుపుకోవడానికి భక్తకోటి సమాయత్తమైంది. వేములవాడలో ఉదయం 12 గంటల నుంచి 3 గంటల వరకు పురజనులకు సర్వదర్శనం, ఉదయం 3.30 గంటల నుంచి 4 గంటల వరకు ఆలయశుద్ధి, మంగళవాయిద్యాలు, ఉదయం 4 గంటల నుంచి 4.25 వరకు సుప్రభాతం, 4.25 నుంచి 6 గంటల వరకు ప్రాతఃకాలపూజ, అనువంశిక అర్చకుల దర్శన కార్యక్రమాలు ఉంటాయి. సాయంత్రం 4 గంటలకు శివదీక్ష స్వాముల దర్శనం, సాయంత్రం 6 గంటల నుంచి స్వామివారి కల్యాణ మండపంలో మహాలింగార్చన రాత్రి 11.35 నిమిషాలకు లింగోద్భవ కాలంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించనున్నారు. జిల్లాలో ప్రజలందరూ హిందూ సంస్కృతీసంప్రదాయాల్లో అన్ని పండుగలు ఘనంగా జరుపుకుంటారు. రాత్రి సమయాల్లో జరుపుకునే ముఖ్య పండుగల్లో దీపావళి, శివరాత్రి మాత్రమే. శివరాత్రి పర్వదినాల్లో శివ దీక్ష పరుల్లో భక్తి ప్రవాహం పరవళు తొక్కుతుంది. శివరాత్రి జాగరణ మానవ జీవితాలను కష్టాల నుంచి పరిహారం చేసి ముక్తి దాతగా వరాలు కురిపిస్తుందనే నమ్మకం. సప్త లోకాలకు ఆదిశక్తి పరాశక్తి అయిన పార్వతిదేవి, దుర్గగా, చండిగా, కాత్యాయినిగా, కాళీగా, సరస్వతిగా, త్రిపుర సుందరిగా వేర్వేరు రూపాలతో శక్తి ప్రధానగా పూజలందుకుంటుంది. భక్త సులభుడు కనుకనే ఆ స్వామిని హృదయంపు గుళ్లలోను బయట దేవాలయాల్లో ప్రతిష్టించుకున్నారు. విష్ణు అలంకార ప్రియుడు, శివుడు అభిషేక ప్రియుడు, మహా శివరాత్రి రోజు 18 పీఠాలలో మహా రుద్రాభిషేకాలు, పూజలు, దీక్షలు జరుగుతాయి. శివరాత్రి రోజు స్వామి లింగోద్భవుడై భక్తులను అనుగ్రహిస్తాడు. వేములవాడ, శ్రీకాళహస్తి, హన్మకొండ, ఇంద్రకీలాద్రి, శ్రీశైలం, మహానంది, కీసరగుట్ట, ద్రాక్షారామం, భీమేశ్వరం, క్షీరారామం, కాళేశ్వరం వంటి అనేక శైవ క్షేత్రాల్లో శివనామం విన్నా దర్శించిన ముక్తి లభిస్తుందని భావిస్తారు.

శివరాత్రి మహత్యం గురించి సంస్కృతంలో, తెలుగు కావ్యాలు ఎన్నో వచ్చాయి. కాల స్వారూపుడైన శివుడు వెలసిన దేవాలయానికి వెళ్లి దర్శనం చేసుకోని వారికి కాలదోషం కలుగుతుందని పెద్దలు భావిస్తారు.

గోగుపువ్వే శివరాత్రికి శ్రేష్ఠం

మంగళకరుడు... సకల శుభకరుడు... భోళాశంకరుడికి అత్యంత ప్రీతికరమైన పర్వదినం మహాశివరాత్రి. శివ భక్తులు ఉపవాస దీక్షతో శివుడిని కొలిచే క్రమంలో తెలంగాణలో ప్రధానంగా గోగుపువ్వును ఉపయోగించడం కనిపిస్తుంది. ఈసారి గోగుపువ్వు కనిపించడం లేదు. కొద్దిమేరకు ఉన్న గోగుపువ్వు మార్కెట్‌లో అ?ధిక ధరలకు అమ్ముతున్నారు. రూ.10 నుంచి రూ.20 వరకు విక్రయిస్తున్నారు. గోగుపువ్వ లేకుండా గండదీపం ముట్టించరు. దీంతో ఎంత ధరైనా గోగుపువ్వు కొనుగోలు చేస్తున్నారు. మోదుగు చెట్టుకు పూసే పువ్వును ప్రత్యేకంగా ఉపయోగించడానికి గల నేపథ్యాన్ని పరిశీలిస్తే.. మహాశివరాత్రి రోజు పగలంతా ఉపవాసం, రాత్రి వేళ శివాభిషేకాలను, పూజలు, జాగరణ చేస్తారు. నాలుగు రకాలైన అభిషేకాలతో శివుడిని పూజిస్తారు. మొదటి జాములో శివుడిని పాలతో అభిషేకించి, పద్మాలతో పూజ చేస్తారు.

# 2 కోట్ల రూపాయలతో వైభవంగా ఏడుపాయల జాతర

## కోటి రూపాయలతో మమ అనిపించిన ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం

## మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్





మెదక్ మార్చ్ 08(ప్రజాకలం ప్రతినిధి )మహాశివరాత్రి పర్వదినాని పురస్కరించుకోని ఏడుపాయల వనదుర్గభవాని మాత ఆలయ జాతర ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు.అమ్మవారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్, శివాణి రెడ్డిలు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఆది యోగి ఉత్సవ మూర్తి వద్ద జ్యోతి ప్రజ్వలనచేసి జాతర ప్రారంభించారు.ఆర్టీసీ ఏర్పాటు చేసిన ఉచిత బస్సును ఎమ్మెల్యే ప్రారంభించారు.ఉదయం నుంచే ఏడుపాయలకు భక్తుల రాక మొదలైంది.మంజీరా నదీ పాయల్లో భక్తులు పుణ్య స్నానమాచరిస్తున్నారు.పెద్ద ఎత్తున దుకాణాలు వెలిశాయి.ఆర్టీసీ వందలాదిగా ప్రత్యేక బస్సులు నడుస్తున్నాయి.అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేయగా కమిటీ చైర్మన్ బాలాగౌడ్, ఈవో మోహన్ రెడ్డిలు శాలువాతో ఎమ్మెల్యే, కలెక్టర్ ను సత్కరించారు.అడిషల్ కలెక్టర్ లు రమేష్, వెంకటేశ్వర్లు, స్థానిక ఎంపిపి చందన ప్రశాంత్ రెడ్డిలు కుటుంబసమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు.ఆర్డీవో రమాదేవి అమ్మవారిని దర్శించుకుని జాతర ఏర్పాట్లు పర్యవేక్షణ చేశారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఎన్నడూ లేని విధంగా ఏడుపాయల జాతర ఉత్సవాలను ఈ సంవత్సరం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ప్రతి సంవత్సరం కోటి రూపాయలతో మమ అనిపించిన ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు రెండు కోట్ల రూపాయలతో అంగరంగ వైభవంగా ఏడుపాయల జాతర ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఆయన పేర్కోన్నారు.





## చిదానంద రూప...

# శివోహం... శివోహం...

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు శివాలయాలను సందర్శించుకుని ఆ నీలకంఠుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని పలు శివాలయాలలో నిర్వహించిన వేడుకల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆ నీలకంఠుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నిరాకారుడు, నీలకంఠుడు అయిన ఆ పరమేశ్వరుని కొలవడం ద్వారా మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా కోరిన కోరికలు నెరవేరుతాయన్నారు.

అంగడిపేటలో....

132- జీడిమెట్ల డివిజన్ అంగడిపేటలోని శివాలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈపూజల్లో ఎమ్మెల్యేతో పాటు 132 డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, జైపాల్ గౌడ్, అనిల్ గౌడ్, వినీత్, దీక్షితులు పంతులు, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, జగద్గిరిగుట్ట శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణుయాదవ్, 129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మాణిక్య నగర్ లో...

131 – కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ లోని కాశీ విశ్వేశ్వరాలయంలో నిర్వహించిన శివరాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్ తో కలిసి స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈపూజా కార్యక్రమంలో 131 డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు కిషోర్ చారి, మహేష్, ఖలీల్, రమేష్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ నగర్ – కాలనీలో....

125 – గాజుల రామారం డివిజన్ శ్రీరామ్ నగర్ – కాలనీలోని శ్రీ శివ మార్కండేయ స్వామి దేవస్థానం నందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాశివరాత్రి పూజా కార్యక్రమాల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పాల్గొని శివ మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ.వివేకానందని ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. ఈపూజా కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, ఆలయ ధర్మకర్త రాజశేఖర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, సింగార మల్లేష్, మహేష్, సుజాత, లక్ష్మణ్ గౌడ్, సతీష్ గౌడ్, సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, సుభాష్ నగర్ డివిజనల్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సూరారం కాలనీ ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయంలో...

130- సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీలోని ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కుమ్మరి కృష్ణ, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, సీనియర్ నాయకులు యూసుఫ్, గుబ్బల లక్ష్మీనారాయణ, వెంకటస్వామి, పందిరి యాదగిరి, రాజ్ కుమార్, ప్రభాకర్, రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సూరారం శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో...

130–సుభాష్ నగర్ డివిజన్ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన మహాశివరాత్రి ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద పాల్గొని నిరాకారుడు, నీలకంఠుడు అయిన ఆ దేవదేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ముద్దాపురం మధన్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, గుబ్బల లక్ష్మీనారాయణ, మహేష్ గౌడ్, కూన రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ నగర్ కాశీ విశ్వేశ్వర దేవాలయంలో...

130–సుభాష్ నగర్ డివిజన్ సుభాష్ నగర్ నందుగల కాశీ విశ్వేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ఆ గంగాధరుడైన మహాశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బిజిలి సాంబయ్య, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, సీనియర్ నాయకులు ఎం.ఎన్.వాసు, గుబ్బల లక్ష్మీనారాయణ, అడప శేషు, అనోక్, బిజిలి గోపి, బిజీలీ యువరాజ్, నదీమ్ రాయ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి శామీర్ పేట మండలం లో

# భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

## -శివాలయాలలో అభిషేకాల కోసం బారులు తీరిన భక్తులు



శామీర్ పేట, మార్చి 08 (ప్రజా కలం ) : ఉమ్మడి శామీర్ పేట మండలంలో శివ నామస్మరణతో మారుమోగాయి. శుక్రవారం శామీర్ పేట, మూడు చింతలపల్లి మండలాలతోపాటు తూముకుంట మున్సిపల్ పరిధిలో మహాశివరాత్రి పురస్కరించుకొని శివాలయాలను సుందరంగా అలంకరించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు శివాలయాల్లో స్వామివారిని దర్శనం చేసుకుని అభిషేకాల కోసం బారులు తీరారు. మధ్యాహ్నం వరకు ఉమ్మడి మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో బ్రాహ్మణ సహాయంతో ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ చేశారు. వీరభద్ర స్వామి ఆలయంలో, రామాలయంలో స్వామివారికి అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవర యాంజల్, తూముకుంట, తూముకుంట శ్రీ గాయత్రీ మహా క్షేత్రంలో ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్వీఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో, బొమ్మరాశి పేట, పొన్నాల, ఉద్దమర్రి, లక్ష్మాపూర్, మూడు చింతలపల్లి, నాగిశెట్టిపల్లి, కేశవరం, అలియాబాద్, లాల్ గడి మలక్ పేట, కొల్తూరు, తురకపల్లి, మజీద్ పూర్ గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో భక్తులు శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. లక్ష్మాపూర్, కేశవరం గ్రామాలలో స్వామివారి కళ్యాణం భక్తుల కోలాహలం మధ్య ఘనంగా నిర్వహించారు.ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లను చేపట్టారు. ఉమ్మడి శామీర్ పేట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శివాలయాల వద్ద పేట్ బషీరాబాద్, శామీర్ పేట, తుర్కపల్లి లోని జీనం వ్యాలీ పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# పరమశివుడి ప్రత్యేక పూజలో కొలన్ శ్రీనివాస్ రెడ్డి



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

మహా శివరాత్రి పర్వదినం సందర్భముగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకుడు కొలను శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ లోని సుప్రసిద్ధం శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్త గా సతి సమేతముగా తేజ శ్రీనివాస్ రెడ్డితో పాటు పాల్గొని లింగ రూపంలో కొలువు తీరిన ఆ పరమ శివుడికి పంచామృతాలతో, చందన, కుంకుమ, విభూది, మారేడు దళాలతో ప్రత్యేక అభిషేకాలు , అర్చనలు చేయించారు.

కనక దుర్గమ్మ దేవాలయం ఆలయ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి దంపతులు ఇరువురు అమ్మ వారికి పట్టు చీర, ఒడి బియ్యం సమర్పించి కుంకుమ అర్చన చేయించి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం రాజీవ్ గృహకల్పలో ఉమా మహేశ్వర దేవాలయము లోనూ ఆలయ చైర్మన్ గా గుడిలో లింగరూప శివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ప్రతి గుడిలోను ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి దంపతులను శాలువాతో సత్కరించారు అర్చకులు అభిషేక జలాలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ఆ పరమశివుని పూజించండి మీరు కోరిన కోరికలు నెరవేరుస్తారు అని ప్రజలకు చెప్పారు.

# కండ్లకోయ సభకు భారీగా తరలి రండి

## : కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్: మేడ్చల్ కండ్లకోయలో నూతనంగా నిర్మించ బోతున్న ఐటీ పార్క్ శంకుస్థాపన మరియు భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి విచేయు చున్నందున శుక్రవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి , కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, మేడ్చల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ సమక్షంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ...రేవంత్ రెడ్డి విచేయుచున్న భారీ బహిరంగ సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు 4 గ్యారంటీలు అమలు అయ్యాయని పూర్తి చేశారు. త్వరలోనే గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులైన వారికి ఇంటి స్థలం, ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలు ఇవ్వనున్నారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, NSUI నాయకులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్పల్లి టిఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగిన శేరిసతీశ్ రెడ్డి

## కాంగ్రెస్ నేత బండి రమేష్ పై విమర్శలా

## సతీష్ అరోరా అక్రమ నిర్మాణాలను వెలికితీస్తాం కోట్లకి ఎలా పడిగెత్తాడు.

## కూకట్ పల్లి బీఆర్ఎస్ నియోజకవర్గం కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ ఆరోరాకు బహిరంగ సవాల

**కూకట్ పల్లి మార్చి 8(ప్రజాకలం ప్రతినిధి):** తెలంగాణ ద్రోహి సతీష్ అరోరా ఉద్యమకారులను వేధించి ఎమ్మెల్యేని అడ్డం పెట్టుకొని కోట్లాది రూపాయలు సంపాదించలేదా అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి సవాల్ విసిరారు. కూకట్ పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ కోఆర్డినేటర్ పేరుతో నియోజకవర్గంలోని కార్పొరేటర్లను డమ్మీగా చేసి అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తూ కోట్లాది రూపాయలు సంపాదించారని ఆరోపించారు. రెడ్డి సతీష్ అరోరా, కూకట్ పల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన బండి రమేష్ గారి పై విమర్శలు చేసే అంత ఆయ్యావా అని ప్రశ్నించారు. కూకట్ పల్లి జోనల్ పరిధిలో అధికారులను బెదిరించి వేలాది మంది బిల్డర్లు/ బిల్డింగ్ నిర్మాణదారుల వద్ద కోట్లాది రూపాయలు వసూలు చేసింది నిజం కాదని ప్రశ్నించారు. త్వరలోనే రెడ్డి సతీష్ అరోరా అధికారాన్ని అడ్డం పెట్టుకొని రక్తం తాగిన విధంగా అమాయకులను బెదిరించి పీల్చి పిప్పి చేశారని ఆరోపించారు. నీలో తెలంగాణ రక్తం ప్రవహిస్తే తెలంగాణ అమరవీరుల స్థూపం వద్దకు వచ్చి తెలంగాణ ఉద్యమకారులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే సతీష్ అరోరా నియోజకవర్గంలో చేసిన ఆగడాలు అక్రమాలపై చార్జీషీట్ విడుదల చేస్తామని,



బాధ్యులైన అధికారులపై సైతం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతామని శేరి సతీష్ రెడ్డి ప్రకటించారు.



శ్రీ శివగంగా ఆలయంలో

# ప్రత్యేక పూజలు

-మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

-జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్



మహేశ్వరం, మార్చి 08, (ప్రజా కలం)

మహాశివరాత్రి సందర్భంగా మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ శివగంగా రాజరాజేశ్వర స్వామి వారిని మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు తీగల కృష్ణారెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ అర్చకులు సభ్యులు డైరెక్టర్లు కమిటీ మెంబర్లు అనిత రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అనిత రెడ్డి శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆ పరమశివుడికి పంచామృతంతో అభిషేకాలు చేశారు. ఆ స్వామి వారి ఆశీస్సులు మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరి మీద ఉండాలని కోరుతూ రంగారెడ్డి జిల్లాలోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయానికి మహాశివరాత్రి సందర్భంగా వేల సంఖ్యలో ప్రజలు తరలివస్తారని వారు కోరిన కోరికలు ఆ పరమశివుడు తీరుస్తాడని చెప్పుకొచ్చారు. అనంతరం గట్టుపల్లి గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఛైర్పర్సన్ అనిత రెడ్డి, ఆలయ చైర్మన్ అల్లే కుమార్, కమిటీ సభ్యులు, పలువురు నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

## మానవత్వం చాటుకున్న అక్షిత ఫౌండేషన్ చైర్మన్ సన్నీ కుమార్ రాపాక





మహేశ్వరం, మార్చి 08, (ప్రజా కలం)

అక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్, చార్ మినార్ పరిసర ప్రాంతాలలో రోడ్ల పక్కన నివసించే 48 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి అక్షిత ఫౌండేషన్ చైర్మన్ సన్నీ కుమార్ రాపాక మానవత్వం చాటుకున్నారు. ఈ రోజుల్లో సొంత తల్లిదండ్రులను పట్టించుకోని పరిస్థితుల్లో సన్నీ కుమార్ రాపాక సేవ చేస్తూ తన వంతు సహాయం చేస్తున్నారు.

## శ్రీ శివగంగ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

మహేశ్వరం, మార్చి 08, (ప్రజా కలం)

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మహేశ్వరంలోని శ్రీ రాజ రాజేశ్వరి శివగంగ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ గుడిలో ఈ రోజు ఉదయం నుండి వందలాదిగా ప్రజలు తరలి వచ్చి ప్రత్యేక పూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. నేను ప్రతి సంవత్సరం శివరాత్రికి ఈ ఆలయానికి వచ్చి పూజలు చేస్తానని, ఈ సంవత్సరం కూడా ఈ రోజు ఇక్కడే ప్రత్యేక పూజలో పాల్గొన్నానని తెలిపారు. ఆలయం లో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సదుపాయాలు కల్పించారన్నారు. ఈ ఆలయానికి లక్షలాది మంది భక్తులు వస్తుంటారు. దానికి తగిన విధంగా ఏర్పాట్లు చాలా అద్భుతముగా చేశారని అన్నారు. భక్తులు భక్తి శ్రద్ధలతో మహా శివరాత్రిని చాలా పవిత్రంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా అందరికి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మల్లప్ప గుట్ట జ్యోతిర్లింగాన్ని దర్శించుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి, మార్చి 08, (ప్రజా కలం)

గుండాల అంబా రామలింగేశ్వర స్వామిని కల్వకుర్తి పట్టణంలోని భీమేశ్వర ఆలయాన్ని తలకొండపల్లి మండలం మల్లప్ప గుట్ట జ్యోతిర్లింగాన్ని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దర్శించుకున్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ శివాలయాలను దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి జడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దర్శించుకున్నారు. మొదటగా వెల్దండ మండలంలోని గుండాల గ్రామ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని ఆలయానికి వచ్చే భక్తులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పదివేల మంచినీళ్ల బాటిల్స్ అందించడంతోపాటు భక్తులకు పండ్లను కూడా అందించడం జరిగింది. తర్వాత కల్వకుర్తి పట్టణంలోని శివాలయం రోడ్ లోని బీమా లింగేశ్వర స్వామిని దర్శించుకుని అక్కడ ఆలయానికి చుట్టూ ప్రహరీ రేకులను వేయిస్తానని ఆలయ కమిటీకి తెలియపరచడం జరిగింది. తర్వాత తలకొండపల్లి మండలంలోని గట్టిపల్లపల్లి మరియు మల్లప్పగుట్ట జ్యోతిర్లింగాన్ని దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ ,ఉప్పల మిత్ర మండలి




పూరి రమేష్,బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కిషోర్, ఉప్పల మిత్ర బృందం బుచ్చి బాబు, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, బిఆర్ఎస్వీ కల్వకుర్తి ఉపాధ్యక్షుడు నాగరాజు, బిఆర్ఎస్వి కార్యదర్శి అల్లుడు కృష్ణ మరియు వెల్దండ, కల్వకుర్తి, తలకొండపల్లి ఆలయాల అభివృద్ధి కమిటీ మరియు ఆలయ కమిటీ బృందం తదితరులు పాల్గొన్నారు.

# పలు శివాలయాలలో ప్రత్యేక పూజలు

## నిర్వహించిన చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

చేవెళ్ల, మార్చి 08, (ప్రజా కలం)

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గంలోని శంషాబాద్ సిద్దులగుట్ట శివాలయం రాజేంద్రనగర్ రాంబాఘ్ శివాలయం, కిస్మత్ పూర్ శివాలయంబీ శేరిలింగంపల్లి మదీనా గూడ శివాలయంలో పండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, చేవెళ్లలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో మరియు నవాబ్ పేట్ మండలంలోని ఎల్లకొండ శివాలయంలో, పరిగిలోని పూడూర్ మండలం, దామగుండం శివాలయంలోబీ వికారాబాద్ లోని బుగ్గా రామలింగేశ్వర ఆలయం, తాండూర్ పట్టణంలోని శివాజీ నగర్ భూకైలాష్ ఆలయంలో మరియు బషీరాబాద్ మండలం, జీవంగి గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు ఉదయం నుండి పలు శివాలయాలకు వెళ్లినపుడు వందలాదిగా ప్రజలు తరలి వచ్చి ప్రత్యేక పూజలో పాల్గొనడం చూసి చాలా సంతోషంగా అనిపించింది అన్నారు. నేను ప్రతి సంవత్సరం శివరాత్రికి శివాలయానికి వచ్చి పూజలు చేస్తానని, ఈ సంవత్సరం కూడా ఈ రోజు పలు ఆలయాలలో ప్రత్యేక పూజలో పాల్గొన్నానని తెలిపారు. మహా శివరాత్రి పర్వదినం మనకు ప్రత్యేకమైన పండుగ ఎక్కువగా ఉపవాస దీక్షలు చాలా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. అలాగే రాత్రంత జాగారము ఉండి శివనామ స్మరణతో ఆలయాలలో ప్రత్యేక పుజలు నిర్వహిస్తుంటారు. భక్తులు భక్తి శ్రద్ధలతో మహా శివరాత్రిని చాలా పవిత్రంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా అందరికి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేశ్వరం బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్



మహేశ్వరం, మార్చి 08, (ప్రజా కలం)

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర మండలంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తల్లోజు ఆచారి, కడారి జంగయ్య యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మహేశ్వరం మండల ఎంపీపీ కుండే వెంకటేష్,స్థానిక ఎంపీటీసీలు సుదర్శన్ యాదవ్, మహేశ్వరం మండలం బీజేవైఎం అధ్యక్షుడు శ్రవణ్, సర్పంచులు, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, తుక్కుగూడ కౌన్సిలర్లు బోధ యాదగిరిరెడ్డి, జాపాల సుధాకర్, తుక్కుగూడ బీజేవైఎం అధ్యక్షులు రాకేష్ గౌడ్, నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ ముదిరాజ్, నిఖిల్ సింగ్, బిజెపి,బీజేవైఎం ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పత్రీజీ శక్తిస్థల్ నిర్మాణ పనులకు భూమి పూజ

### పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కడ్తాల్ జెడ్పిటిసి దశరథ్ నాయక్



కడ్తాల్, మార్చి 08, (ప్రజా కలం)

మహాశివరాత్రి మహిళల దినోత్సవం సందర్భంగా కడ్తాల్ మండలంలోని మహేశ్వరం మహా ధ్యాన పిరమిడ్ లో పత్రీజీ శక్తి స్థల్ నిర్మాణ పనులను చైర్మన్ విజయభాస్కర్ రెడ్డితో కలిసి గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ధ్యానానికి మారుపేరు పత్రీజీ అని ఈరోజు ఆయన మన మధ్యన లేకపోవడం బాధాకరమని అన్నారు. కానీ ధ్యానం ఉన్నంతవరకు పత్రీజీ మనతోనే ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, ట్రస్టు సభ్యులు పత్రీజీ కూతురు పారిమిత, సాంబశివరావు, దామోదర్ రెడ్డి, శ్రీరామ్, గోపాల్, చంద్రశేఖర్, రాంబాబు, నీరజారెడ్డి, లక్ష్మి, మాధవి,రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నా జడ్పీటీసీ అనురాధ పత్య నాయక్

మహేశ్వరం, మార్చి 08, (ప్రజా కలం)


ఆమనగల్ పట్టణంలోనూ జడ్పీటీసీ అనురాధ పత్య నాయక్ నివాసంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళలు అని రంగంలో ముందుండాలని చెప్పేసి అదేవిధంగా భూదేవికి ఉన్నంత ఓపిక మహిళకు ఉంటుందని జిల్లా సాంఘిక సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్మన్ జడ్పీటీసీ అనురాధ పత్య నాయక్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సల్మా, స్వాతి, చంద్రకళ, విజయ, అలివేలు శారద, యాదమ్మ, కవిత, ఇంకా మహిళలు పాల్గొన్నారు.



## పలు దేవాలయల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, మార్చి 08, (ప్రజా కలం)

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం, గట్టుపల్లి,మంఖాల్ గ్రామాల్లో దేవాలయాల్లో మాజీ మంత్రి,స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివ రాత్రి సందర్భంగా ప్రజలందరికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. పరమశివని కృపతో అందరికి మేలు జరుగాలని కోరుకున్నారు. ఉపవాస దీక్షలతో, జాగరణతో శివ నామ స్మరణతో సర్వత్రా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని,అందరి కోరికలు నెరవేరాలని,మహేశ్వరం నియోజకవర్గము అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



# అత్యాచారాలకు వ్యతిరేకంగా సమానత్వ సాధనకై పోరాడుదాం

## జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా





భువనగిరి, మార్చి 08, (ప్రజా కలం)

నాటిస్ఫూర్తితో నేడు మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా సమానత్వ సాధనకై పోరాడుదమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని గంటల తగ్గింపుకోసం, సమానత్వం కోసం, పని ప్రదేశంలో సౌకర్యాల కల్పన కోసం, పురుషులతో సమానంగా వేతనం కోసం 1857 మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో వేలాదిమంది యువతులు, మహిళలు విరోచితంగా పోరాడి కాల్చివేతకు గురై వీరనారీమణుల బలిదానంతో ప్రపంచవ్యాప్తంగా అనేక హక్కులు సాధించుకున్న మహిళలు ఆ స్ఫూర్తితోనే నేటికీ తమపై జరుగుతున్న దాడులు ,హత్యలు అత్యాచారాలకు వ్యతిరేకంగా ఐక్యంగా సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. శుక్రవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో మండల ఆఫీస్ బెరర్స్ సమావేశం జరుగగా ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వ్యవసాయ కూలీ, సంఘం సీనియర్ నాయకురాలు చిదుగుల్ల యాదమ్మ ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా నర్సింహ్మా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆనాడు సమానత్వం కోసం పోరాడి అమరులైన వీరవనితల బలిదానం రోజునే ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా నిర్వహించుకుంటున్నామని ఈరోజు అంత అంతర్జాతీయంగా మహిళా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమైన రోజుగా నిలిచిందని అన్నారు. ఆకలి కడుపులతో చావడం కన్నా పోరాడుతూ చావడం మేలు అంటూ తెగువ ప్రదర్శించిన వీరనారీమణులు ఆనాటి అమరులు అని అన్నారు. భవిష్యత్తు పోరాటాలకు స్త్రీ జాతిని సహాయం చేసింది మార్చి 8 అని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే దేశంలో బాల్య వివాహాల నిషేధ చట్టం, ప్రత్యేక వివాహా చట్టం , వరకట్నం నిషేధ చట్టం , సమాన పనికి సమాన వేతనం చట్టం , కుటుంబ కోర్టు చట్టం, మహిళలను అసభ్యంగా చిత్రించటాన్ని నిరోధించే చట్టం, ఆస్తి హక్కులో సమాన హక్కు చట్టం, భ్రూణ హత్యల నిరోధక చట్టం, ర్యాగింగ్ నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టం, నిర్భయ చట్టం లాంటి అనేక చట్టాలు వచ్చాయని తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు అనేక రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతూ రాణిస్తూ అందరికీ ఆదర్శంగా వంతంగా ఉంటున్నారని నర్సింహ్మా తెలియజేశారు. కానీ భారతదేశంలో వినిమయ సంస్కృతి పెరిగిన తర్వాత నూతన ఆర్థిక విధానాలు వచ్చిన ఫలితంగా మహిళలపై రోజురోజుకు దాడులు హత్యలు అత్యాచారాలు పెరిగాయని స్త్రీని దేవతతో సమానంగా పూజించే భారతావనిలో మహిళలపై వేధింపులు నిత్య కృత్యమయాయాన్ని ఆవేదన వెలిబుచ్చారు. నిర్భయ లాంటి చట్టాలు ఉన్నా మహిళలపై నా దాడులు మాత్రం ఆగడం లేదని మహిళలు స్వేచ్ఛను కోరుకుంటే నగ్నంగా ఎందుకు తిరగడం లేదని వ్యాఖ్యానించి స్వేచ్ఛ అనే పదానికి వక్ర భాష్యం చెప్పారు హర్యానా సీఎం ఖట్టర్, మహిళా స్వేచ్ఛ వినాశనానికి పునాది అంటూ యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వ్యాఖ్యానించారు ఈ విధంగా ఆనాడు మనువాదము స్త్రీల యొక్క హక్కులను ఏ విధంగా హరించాలని చెప్పిన విధంగానే ఈనాటి మనువాదులు ఆ విధంగానే స్త్రీలను కించపరుస్తున్నారని విమర్శించారు. ప్రతిరోజు స్త్రీలు కుటుంబ హింస, లైంగిక హింస, రాజకీయ హింస, రాజ్యహింస ఎదుర్కొంటున్నారని అన్నారు.

స్త్రీలను పండుగల పేరుతో విస్తృతంగా ప్రచారం చేస్తూ, పూజిస్తూ ఆ స్త్రీలపైనే దాడులు జరుగుతుంటే ఆ స్త్రీలపైనే దాడులు జరుగుతుంటే ఎందుకు పాలకులు అరికట్టలేకపోతున్నారని ప్రశ్నించారు. దేశంలో రోజురోజుకు మహిళలపై దాడులు పెరిగాయని కేంద్రంలోని బిజెపి పాలనలో ఒక 2023 సంవత్సరంలో నాలుగు లక్షల 45 వేల కేసులు నమోద అయ్యాయని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై దాడులు హత్యలు, అత్యాచారాలు చాలా పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజలు మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా స్త్రీ సమానత్వం కోసం, వారికి ఉన్న చట్టాల అమలు కోసం, వారి హక్కుల కోసం అందరూ ఐక్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో పోరాడాలని నర్సింహ్మా పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు గంగాదేవి సైదులు అధ్యక్షత వహించగ ఇంకా ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి గుంటోజి శ్రీనివాస్ చారి, మండల కార్యదర్శి బొజ్జ బాలయ్య, మండల ఉపాధ్యక్షులు బోయ యాదయ్య, మామిడి స్వరూప, మండల సహాయ కార్యదర్శిలు రాపోతు పద్మ ,యాట బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన లక్ష్మీదేవి కాల్వ మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్

అడ్డగూడూర్ /ప్రజా కలం ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి చెందిన గుజ్జరి మధు అనారోగ్య సమస్యతో ఇటీవల కాలంలో మృతి చెందడం జరిగింది, ఇట్టి విషయం తెలుసుకున్న లక్ష్మీదేవి కాల్వ మాజీ సర్పంచ్ నారగోన అంజయ్య గౌడ్ 5000/- రూపాయలు ఆర్థిక సాయం పంపించడం జరిగింది, మాజీ సర్పంచ్ అందుబాటులో లేకపోవడంతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వల్లంబట్ల రవీందర్ చేతుల మీదుగా మృతుని కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది, మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ కు లక్ష్మీదేవి కాలువ గ్రామస్తులు నిరుపేద కుటుంబానికి సాయం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం.

సంస్థాన్ నారాయణపురం.మార్చి 8. ప్రజా కలం.

భారతీయ జనతా పార్టీ నారాయణపురం మండల శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జై హిందు ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది జిల్లాశాఖ అధ్యక్షుని ఆదేశాల మేరకు నారాయణపురం మండల పార్టీ నూతన అధ్యక్షులు అయిన సుర్వి రాజు గౌడ్ గారిని నియమించినందున ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ కొన్ని పత్రికల్లో ఆత్మూరి రాములు అనే వ్యక్తి పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా 04/03/2024న జరిగిన మండల పదాధికారుల సమావేశంలో మండల అధ్యక్షుని ఎన్నిక కోసం జరిగిన మీటింగ్లో ఆరోజు ఎవరిని కూడా అధ్యక్షుడిగా ప్రకటించలేదు, కానీ ఆరోజు అధ్యక్షుని పదవి కోసం ఆశావాహుల



పేర్లను జిల్లా పార్టీకి పంపించడం జరిగింది కానీ పార్టీని,పత్రికా విలేకరులను,ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా తన తమ్ముడు అయినా ఆత్మూరి గిరి మండల ప్రధాన కార్యదర్శిగా ఉండి ఆ రోజు మినిట్ బుక్కు తన దగ్గర పెట్టుకొని ఎవరు చేయని తీర్మానాన్ని పార్టీ తీర్మానంగా సృష్టించి పత్రికాముఖంగా ఆత్మూరి రాములు అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లుగా ఇచ్చిన ప్రకటన చెల్లదు, వీరు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు జిల్లా శాఖకు ఫిర్యాదు చేయడం జరిగింది కావున జిల్లా శాఖ వీరిపైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ యాదవ్ గారు కోరనైనది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి గారు ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి తంగళ్ళ సత్తయ్య గారు వంగరి రఘు గారు దాసోజు వెంకటాచారి గారు కుకుడాల మహేందర్ రెడ్డి గారు జక్కర్తి బిక్షం గారు బండమీది కిరణ్ గారు గొల్లూరి యాదగిరి గారు కొర్ర శంకర్ నాయక్ గారు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఉప్పల.

సంస్థాన్ నారాయణపురం. మార్చి 8.ప్రజా కలం.

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన చిలివేరు (నల్లాల) ఎల్లయ్య నిన్న రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం వారి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, భూపని బలరాం, పెద్దగోని కృష్ణయ్య, చిలువేరు కృష్ణ,ఉప్పల నాగరాజు, భూపనీ పెద్దులు తదితరులు పాల్గొన్నారు.



## కనుల పండుగగా మహాశివరాత్రి వేడుకలు

### శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక నవ వ్రతము పూజలో భక్తులు

భూదాన్ పోచంపల్లి : (ప్రజా కలం)

మండల వ్యాప్తంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు భక్తులు శుక్రవారం కన్నుల పండుగగా జరుపుకున్నారు. పురపాలిక కేంద్రంలోని నల్ల వీరభద్ర స్వామి దేవాలయంలో, శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులతో ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి. శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ ఉమామహేశ్వర సామూహిక నవ వ్రతములు కన్నుల పండుగగా జరిగాయి. మండలంలోని శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

భూదాన్ పోచంపల్లి: (ప్రజా కలం)


పోచంపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పోచంపల్లి మండల మహిళా అధ్యక్షురాలు నోముల మమత బసవ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. పలువురు మహిళలను శాలువా కప్పి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మమత గారు మాట్లాడుతూ నేటి మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారు అని అన్నారు. రానున్న కాలంలో మహిళలు ఇంకా ముందు అడుగు వేసి దృఢ సంకల్పంతో అన్ని రంగాలలో పురుషులకు దీటుగా పనులు చేయాలని వివిధ రంగాలలో ఉద్యోగాలు సాధించాలన్నారు. మహిళలందరూ కలిసి కలిసికట్టుగా ఉండి మహిళపై జరుగుతున్న అన్యాయాలు గాని అక్రమాలు గాని ఎదుర్కోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్, ఉపాధ్యక్షులు శ్రీశైలం, లింగస్వామి, పోచంపల్లి టౌన్ అధ్యక్షులు మెరుగు శశికళ, వారాల కృష్ణవేణి, ఇందిరమ్మ, వివిధ గ్రామాల నుండి విచ్చేసిన మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# కళ్యాణం...కమనీయం

-అంగరంగ వైభవంగా శ్రీ భవానీ శంకర స్వామి వారి కళ్యాణం

- స్వామి వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన రేపాక ప్రదీప్ రెడ్డి దంపతులు






వలిగొండ మార్చి 9 ప్రజాకలం: మండల పరిధిలోని రెడ్లరేపాకలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ భవాని శంకర స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి 12 గంటల 15 నిమిషాలకు శ్రీ భవానీ శంకర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్వామివారి కల్యాణోత్సవంలో గ్రామానికి చెందిన రేపాక ప్రదీప్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.వేద పండితులు సేనాపతి వెంకట రమణచార్యులు,గోవర్ధన,శ్రీకాంత్ శేషా చార్యులు లచే మంత్రోచ్ఛారణల మధ్య మంగళ వాయిద్యాలు, డప్పుచప్పులు,సన్నాయి మేళాలతో స్వామివారి కళ్యాణం జరిగింది.ఈ సందర్భంగా కళ్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకుని స్వామి అమ్మవార్లకు ఒడిబియ్యం సమర్పించుకున్నారు.అనంతరం శివాలయం శివనామ స్మరణతో మారుమోగింది..ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి రేపాక అరుంధతి,రేపాక సందీప్ రెడ్డి,దేశబోయిన సూర్యనారాయణ,పాశం సత్తి రెడ్డి,మాధ లావణ్య శంకర్ గౌడ్,జంగం శంకరయ్య,పంతంగి రాజు, రావి శ్రీనివాస్ రెడ్డి,చేవ్వ అశోక్,రేపాక శ్రీనివాస్ రెడ్డి,గాడిపల్లి యాదయ్య,బందారపు ఆంజనేయులు,మర్క యాదయ్య,బద్దం నర్సింహ,సిరికొండ బిక్షపతి,జువ్వగాని రవి,చెవ్వ బిక్షపతి,నల్లమాస ధనుంజయ్, వనగంటి సత్యనారాయణ,మహ్మద్ జాని,బద్దం రవిశంకర్,ఉపేంద్ర చారి,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు



## మహాశివరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న చలమల్ల.

సంస్థాన్ నారాయణపురం. మార్చి 8.ప్రజా కలం.

మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా సమస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పాచిన శివాలయం కుమ్మరి వాడ శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి, ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు రాసమల్ల యాదయ్య.చిలువేరు నర్సింహ్మా.మాజీఉపసర్పంచ్ మైలారం రాములు.అందెనరేష్ యాదవ్.బైకనినరేందర్ యాదవ్.అంతటి స్వామిగౌడ్.చిలువేరు జున్ను.దోతిలింగస్వామి. రేవనపెల్లి చందయ్య.అంతటి వెంకటేష్. బాకారం శీను. ఏపూరి శివయ్య. చిలువేరు ప్రసాద్. సినియర్ బిట్టు సత్యం. ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు





# గల్లీ గల్లికో బెల్ట్ షాప్

## -అధికారుల పర్యవేక్షణ నామ మాత్రమే


## -గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం

ప్రజా కలం ప్రత్యేకం..

మెట్ పల్లి, మార్చి 8 (ప్రజాకలం ప్రతినిధి) :: వైన్ షాపుల యజ మానుల అండదండలతో డివిజన్ లోని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్ పల్లి మండలాల్లోని అన్ని గ్రామాలలో వాడ వాడలా బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా వెలు స్తున్నాయి. యంఆర్పి రేటు కంటే 10 రూపాయలు..అదనంగా ఇస్తే ఏ అధికారి మీ జోలికి రారు అని వైన్ షాపు నిర్వాహకులు యథేచ్ఛగా పేర్కొంటున్నా పరిస్థితి, దీంతో బెల్టు షాపులు అమ్మకందారులు ఆటోల్లో మధ్యాన్ని బెల్టు షాప్ లోకి చేరవేస్తున్నారు.

ఇలా డివిజన్ లోని అన్ని మండలాల్లో మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగు తుంది. అధికారులు ఉండగా స్థానికులు ప్రజా ప్రతినిధుల సైతం ఎన్నో సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇబ్రహీంపట్నం, మెట్ పల్లి, మల్లాపూర్ మండలంలో చాలా గ్రామాలలో బహిరంగ ప్రదేశాలలో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఒక్క గ్రామంలో సుమారు 3 నుండి 5 వరకు బెల్టు షాపులు నడుస్తున్నట్లు సమాచారం ఆ మద్యం కూడా హెూటల్ లో కిరాణం, కల్లు దుకాణాలలో విక్రయాల కేంద్రంలుగా మారుతున్నాయి. 24 గంటల మద్య0 అందుబాటులో ఉండడంతో యువత మద్యానికి బానిసగా మారుతున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఇక్కడే కాలం గడుపుతుండడంతో అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయి. నెల నెలకు సంబంధిత అధికారులకు వైన్ షాపు నిర్వాహకులు మాముళ్లు, ఖదీదైన మద్యం బాటిళ్ల తో పాటు పండుగ కానుకలు ముట్టజెప్పుతున్నట్లు ఆరోపణలుపెద్దఎత్తున వినబడుతున్న, ఇది కూడా బహిరంగ రహస్యమేనని,దీంతో బెల్టు షాపులను పట్టించుకునే వారే కరువయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

బెల్టుషాపులో ప్రతి బాటిల్ పై 10 నుండి20 రూపాయలవరకు అధిక ధరలు విక్రయాలుజరుపుతున్నారు. గ్రామంలోని ఈ బెల్టు షాపులు కిరాణా దుకాణాలలోహెూటల్ లో కల్లు దుకాణాలలో మద్యం విక్రయాలు చేపడుతున్నారు. 24 గంటల మద్యం అందుబాటులో ఉండడంతో యువత మద్యానికి బానిసఅవుతున్నారు. క ళ్లముందే నడుపుతున్న బెల్టుషాపులపై అధికారులు దాడులు నిర్వహించకపోవడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. మద్యం షాపుల యజమానులు కొంతమంది అధికారులకు మామూలు ముట్ట జెప్పి ఆ బెల్టు షాపులకు తమ వద్ద ఖాతాలు తెరిచి బెల్టు షాపులు కొనసాగిస్తున్నట్లు సమాచారం, ఎవరైనా ఫిర్యాదు చేస్తే ముందస్తుగానే మద్యం షాపు యజమానులు బెల్టు షాప్ నిర్వా హకులకు సమాచారం చేరవేసి తూతూమంత్రంగా తనిఖీలు చేపడతారు. వారి పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. నిబంధన ప్రకారం లైసెన్సు ఉన్నవారు మాత్రమే మద్యం విక్రయాలు జరపాలి. కానీ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా బెల్టు షాపుల ఏర్పాటు చేసుకుని విచ్చలవిడిగా మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో నకిలీ మద్యం విక్రయాలు జరుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కొన్ని ప్రాంతంలో ఖరీదైన మద్యం బాటిల్ చీప్ లిక్కర్ కలిసి వ్యాపారం సాగిస్తున్నట్లు తెలుస్తుంది. లైసెన్సు లేకుండా మద్యం విక్రయించే వారి పై కేసు నమోదు చేసే



అధికారం ఎక్సైజ్ పోలీసు శాఖలకు ఉంది. 34 ఏటీఎస్ ఎక్సైజ్ చట్టం కింద కేసు నమోదు చేయవచ్చు. శుభకార్యాలయకు, పెళ్లిళ్ల జరిగే సమయంలో ఒక వ్యక్తి 6 బాటిల్ ల కంటే ఎక్కువ విక్రయించరాదు ఎక్సైజ్ అనుమతి తీసు కుంటే అధిక మద్యం విక్రయించాలి. 24 గంటలు మద్యం అందుబాటులో ఉండడంతో యువత పెడదారి పడుతుంది. గ్రామాల్లో క్రైమ్ రేట్ కూడా పెరుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బెల్టు షాపులపై దాడులు నిర్వహించాలని,ఆయా ప్రాంతాల ప్రజలుకోరుతున్నారు. ఇంతవరకు గ్రామాలలో ఎక్సైజ్ శాఖ గాని, పోలీసు శాఖ గాని,బెల్టు షాప్ పై దాడులు నిర్వహించిన పాపాన పోలేదని ప్రజలు వాపోతున్నారు.



### అక్రమంగా బెల్టు షాపులు నడిపిస్తే చర్యలు తీసుకుంటాం - ఎక్సైజ్ సీఐ వినోద్ రాథోడ్

డివిజన్లో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నడిపిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం



# వైభవంగా మహాశివరాత్రి వేడుకలు..

### ..శివ పార్వతుల కళ్యాణాలు..

మెట్ పల్లి, మార్చి 8 (ప్రజాకలం ప్రతినిధి) :మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని డివిజన్ పరిధిలోని ఆయా మండలాలు, గ్రామాల్లోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడయి. తెల్లవారుజామునుంచే స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. శివనామస్మరణలతో ఆలయాలు మారుమోగాయి. భక్తిశ్రద్ధలతో పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో ఏకాదశ రుద్రాభిషేకాలు, రుద్ర హెూమాలు, శివ పార్వతుల కళ్యాణాలు నిర్వహించారు. ఉపవాస దీక్షలతో స్వామివారిని దర్శించుకునే భక్తుల కోసం నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. పలు శివాలయాలను విద్యుత్ దీపాలంకరణలతో అందంగా తీర్చిదిద్దారు. మల్లాపూర్ మండలంలోని కనకసోమేశ్వర ఆలయం, ఇబ్రహీంపట్నం మండలం ఏర్దండి గ్రామంలోని శివాలయం, మెట్‌పల్లి పట్టణంలోని ఆరపేట, ఇంద్ర నగర్ శివాలయాలు, మార్కెట్ లోని ఓంకారేశ్వర, మార్కండేయ, వాగు వద్ద మడేలేశ్వర దేవాలయాలతో పాటు పలు ఆలయాల్లో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.




# షార్ట్ సర్క్యూట్ తో భారీ అగ్నిప్రమాదం

## మూడు దుకాణాలు దగ్ధం



పెద్దపల్లి,మార్చి 08:(ప్రజాకలం )

పెద్దపల్లి పట్టణంలో శుక్రవారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. పెద్దపల్లి పోలీసులు వెల్లడించిన సమాచారం ప్రకారం శుక్రవారం ఉదయం జిల్లా కేంద్రంలోని జండా చౌరస్తా సమీపంలో గల శారద షాపింక్ కాంప్లెక్స్ లోని శ్రీ సూర్య మొబైల్ షాపు ఆవరణలో మొదట విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి పక్కనే ఉన్న ఆర్ ఆర్ పూజ సామాగ్రి దుకాణం,వాచ్ సెంటర్ లోకి మంటలు వ్యాపించడంతో మూడు దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి.సమాచామ మందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి పెద్దపల్లి సీఐ క్రిష్ణ ఎస్సైలు లక్ష్మణ్ రావు,మల్లేష్ లు సిబ్బందితో చేరుకొని,మున్సిపల్ వాటర్ ట్యాంకర్ నీటితో మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ మంటలు అదుపులోకి రాకపోడంతో పెద్దపల్లి,రామగుండం,మంథని అగ్నిమాపక వాహలతో సిబ్బంది రంగంలోదిగి జేసీబీ సహాయంతో దుకాణాల షటర్లను బద్దలు కొట్టి మంటలు అదుపులోకి తేవడంతో షాపింగ్ కాంప్లెక్స్ లోని మిగతా దుకాణాలకు మంటలు వ్యాపించకుండా నియంత్రించ గలిగారు.ఈ అగ్నిప్రమాదంలో మూడు దుకాణాలు దగ్దం కాగా ఎంత మేరకు ఆస్థి నష్టం వాటిల్లిందనేది అధికారులు వెల్లడించాల్సి ఉంది.




# గ్రూప్స్ శిక్షణకు దరఖాస్తు గడువు పొడిగింపు

### -మార్చి 12వరకు గడువు

### కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవికుమార్

పెద్దపల్లి,మార్చి 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో అందించే ఉచిత గ్రూప్ శిక్షణ కొరకు దరఖాస్తు గడువు మార్చి12 వరకు పొడిగించడం జరిగిందని కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్లో శిక్షణ కోసం డిగ్రీ అర్హత కలిగిన ఉమ్మడి కరీంనగర్,పెద్దపల్లి,జగిత్యాల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ,యువకులు నేరుగా వచ్చి మార్చి 12లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షలకు మించరాదని,దరఖాస్తుతో పాటు ఎస్.ఎస్.ఎస్సీ, ఇంటర్,డిగ్రీ,లేటెస్ట్ కుల,ఆదాయ ధృవపత్రాలు ఆధార్ కార్డ్,ఫొటోలతో దరఖాస్తు చేయాలని,అభ్యర్థుల ఎంపిక రిజర్వేషన్,డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని,మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ :0878-2268686లో,బీ.సి స్టడీ సర్కిల్ నూతన భవనం,కరీంనగర్ కార్యాలయ ఆఫీసు వెళల్లో సంప్రదించాల ని,మార్చి 9,10న సెలవు దినాలలోసైతం దరఖాస్తులు తీసుకోబడతాయని కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు ఆ ప్రకటనలో తెలిపారు.





# బహుజన్ సమాజ్ వాదీ పార్టీ కి షాక్

### -బీఎస్పీ పార్టీ కి ఈర్ల కొమురయ్య రాజీనామా


పెద్దపల్లి,మార్చి 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

త్వరలో పార్లమెంటు ఎన్నికలు జరగనున్న వేళ బహుజన్ సమాజ్ వాదీ పార్టీ కి షాక్ తగిలింది.ఆ పార్టీ నేత ఈర్ల కొమురయ్య శుక్రవారం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు.బీఎస్పీ పార్టీ సిద్ధాంతాలను నాయకులు తుంగలోకి తొక్కి ప్రవర్తిస్తున్న తీరుపై బీఎస్పీ పార్టీ నుండి వైదొలుగుతున్నట్లు పెద్దపల్లి మాజీ జడ్పీటీసీ ఈర్ల కొమురయ్య తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీని వీడి బహుజనుల కోసం బీఎస్పీ పార్టీ అండగా ఉంటుందని బీఎస్పీ పార్టీ తోనే బహుజన రాజ్యం వస్తుందని నమ్మి పార్టీలో చేరానన్న ఆయన,ఇటీవల కాలంలో బీఎస్పీ పార్టీ విధివిధానాలను పక్కనపెట్టి పార్టీ నాయకత్వం ప్రవర్తిస్తున్న తీరుపై ఆవేదన చెంది శుక్రవారం బీఎస్పీ పార్టీ కి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.రాబోయే రోజుల్లో తన భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని ఈర్ల కొమురయ్య తెలిపారు.

# వైభవంగా శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి కళ్యాణం

రుద్రంగి, మార్చి 08, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలోని అటవి ప్రాంతంలో వెలసిన శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ధనిష్ట నక్షత్రయుక్త అభిజిత్ లగ్న సుముహూర్తమున ఉదయం గం.11. 05 నిముషాలకు వేద పండితుల మంత్రోచ్ఛరణలు, భక్తుల ఓంకార నామ జపంల మద్య స్వామివారి కళ్యాణ వైభోగం కమణీయంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు కళ్యాణం కన్నుల పండుగగా జరిపించారు. స్వామి వారి కళ్యాణానికి ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణం తిలకించారు. అంతకు ముందు స్వామి వారి పుణ్యవచణం జరిపించారు. శివ కళ్యాణానికి వచ్చే భక్తుల కోసం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. నేడు స్వామి వారి జాతర, అన్నదానం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్, పుట్కపు రాజిరెడ్డి, వైస్ చైర్మన్ నంద్యాడపు లక్ష్మీనర్సయ్య మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్ మరియు భక్తులు పాల్గొన్నారు.



# మార్చి 11న ఐటిఐ లో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా

### -ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ.నరసింహాచారి

పెద్దపల్లి,మార్చి08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

మార్చి 11న ఐటిఐలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నామని, ఆసక్తి,అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.నరసింహా చారి ఒక ప్రకటనలో తెలిపారు.మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యుర్షిప్ ఆధ్వర్యంలో మార్చి11న సోమవారం ఉదయం 9-30 గంటలకు పెద్దపల్లిలోని ప్రభుత్వ ఐటిఐ నందు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నామని,ఈ మేళాకు హైదరాబాద్,కరీంనగర్ నుండి పలు కంపెనీలు హాజరవుతున్నాయని తెలిపారు.ఐటిఐ పాసైన అభ్యర్థులు,పాస్ అయి అప్రెంటిస్ షిప్ రాని అభ్యర్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఆసక్తి గల అభ్యర్థులు www.apprenticeshipindia.gov.in. అనే వెబ్ సైట్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొని సరియైన ధృవపత్రాలతో ఎస్.ఎస్.సి, ఐటిఐ,బయోడేటా,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలు,బ్యాంక్ అకౌంట్ పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐలో మార్చి11న హాజరు కావాలని ఐటిఐ ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో తెలిపారు.



## పారిశుద్ధ్య పరిరక్షణలో మహిళా కార్మికుల పాత్ర కీలకం

### -తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ-పీవీరావు

### -పారిశుద్ధ్య మహిళా కార్మికులకు సన్మానం

పెద్దపల్లి,మార్చి 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పారిశుద్ధ్య పరిరక్షణలో మహిళా కార్మికుల పాత్ర కీలకమని తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ-పీవీరావు




అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ లో పారిశుద్ధ్య మహిళా కార్మి కులను శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పారిశుద్ధ్య మహిళా కార్మికులు సమాజంలో భాగమనీ,గ్రామంలో చెత్తాచెదారాలను సేకరిస్తూ పరిశుభ్ర వాతావరణన్ని నెలకొల్పుతున్నారన్నారని,అట్టివారిని గౌరవించాల్సిన బాధ్యత తమపై ఉందని గుర్తించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున వారిని ఘనంగా సన్మానించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని డీఎల్ పీఓ అటుకాపురం శంకర్,ఎంపీటీసీ ధర్మల రాజసంపాత్,భోగే లింగయ్య,సెక్రటరీ ఎం.ఏ.ఖరీమా బేగం,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## పరమశివుని స్మరణలో భక్తులు

పెద్దపల్లి,మార్చి 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) కలి మానవులు అజ్ఞాన వశమున పాపరతులై యుండి పలు క్లేశాలను అనుభవిస్తూ ఉంటారు. తరుణోపాయం



సాయం కొరకు తమ బాధలను దుఃఖములను బాపుమని పరమేశ్వరుని వేడుకుంటూ వుంటారు. శివుడు భోళాశంకరుడు గదా..! ఇది తెలిసి కూడా నిశ్చల భక్తితో,శ్రద్ధతో,ఆరాధనలు చేయాలనే తలంపును మరచిపోతూ ఉంటారు. పరమశివుని సేవించినచో ఫలము నిండుగా లభిస్తుంది.కానీ పర్వ దినాలలోనే తమ భక్తిని చాటుకొనుటకు శివలింగారాధన చేస్తూ వుండటం జగద్విదితమే. మహా శివరాత్రి ని పురస్కరించుకొని పెద్దపల్లిలో భక్తులు దేవాలయాల్లో పరమ శివుని దర్శనం చేసుకొని వారి వారి నివాసాల్లో భోలా శంకురునికి కృపా కటాక్షం కోసం ప్రత్యేక పూజలు చేసుకుంటూ ఆ పరమశివుని స్మరణలో భక్తులు మునిగిపోతున్నారు.

## రామలింగేశ్వర ఆలయంలో మల్లు ప్రసాద్ ప్రత్యేక పూజలు

ఖమ్మం మార్చి 8 (ప్రజాకలం న్యూస్)

ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జైశ్రీరామ్ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మల్లు ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మల్లు




ప్రసాద్ మాట్లాడుతూ మహాశివరాత్రి స్నానాల లక్ష్మీపురానికి ఒక ప్రత్యేకత ఉందంటూ ఆనాటి కాలంలో స్వయానా రాములవారు కాలనడకన లక్ష్మీపురం గ్రామంలో మున్నేటిలోని స్నానాలు చేసినట్టు చరిత్ర ఉందంటూ మున్నేరు లోని రాములవారు స్నానం చేసినందుకు అక్కడ రామగుండంవని పేరు ఉందన్నారు పుణ్యాస్నానాలు ప్రతి ఒక్కరు ఆ రామగుండంలో స్నానాలు చేస్తుంటారని చెప్పుకొచ్చారు. ఆ మున్నేరు లోని స్నానాలు చేస్తే సకల దోషాలు తొలగిపోతాయని పూర్వకాలము నుంచి మున్నేరు ఎంతో ప్రత్యేకత ఉందని జైశ్రీరామ్ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మల్లు ప్రసాద్ తెలియజేశారు. పూర్వకాలం నుంచి స్నానాల లక్ష్మీపురంలో జాతర మూడు రోజులు ప్రతి సంవత్సరం జరుగుతుందని తెలియజేశారు ఎంతోమంది భక్తులు పుణ్యాసం స్నానాలు చేస్తారని తెలిపారు. ఆ రామగుండంలో స్నానం చేయటం మా జన్మ ధన్యమైందని మల్లు ప్రసాద్ తెలిపారు

## థి బులయన్ మూర్చేంట్ వారి ఆధ్వర్యంలో మహా శివరాత్రి

మధిర మార్చి 8 ( ప్రజా కలం న్యూస్ )

మధిర శివాలయం ప్రాంగణంలో మజ్జిగ పంపిణి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది దీనిని మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కొనా ధని కుమార్, పాటిబండ్ల సత్యంబాబు, అద్దంకి రవికుమార్, దుంప వెంకటేశ్వర రెడ్డి, నిడమానూరు వంశీ, కర్నాటి రామారావు, తలుపుల వెంకటేశ్వర్లు, మునుగోటి వెంకటేశ్వర్లు, చల్ల శ్రీనివాస్ రెడ్డి,మధిర సేవా సమితి అధ్యక్షులు వల్లబోతు ప్రసాద్ రావు, నంబూరు మురళి, సి ద్దంశెట్టి సందీప్ తదితరులు పాల్గొన్నారు



## వేయిస్తంభాల గుడి నిర్మాణానికి
# 72 ఏళ్లు పట్టింది



**శివరాత్రి పర్వదిన సందర్భంగా హనుమకొండలోని వేయి స్తంభాల గుడిలోని పునర్నిర్మించిన కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన..**

**-కేంద్ర సాంస్కృతిక శాఖ, పర్యాటకశాఖ మంత్రి కిషన్ రెడ్డి**

హనుమకొండ మార్చి 8
ప్రజా కలం ప్రతినిధి

వేయిస్తంభాల గుడిని కట్టేందుకు 72 సంవత్సరాలు పట్టిందని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆ ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో పునర్నిర్మించిన కల్యాణ మండపాన్ని ఆయన ప్రారంభించారు. యాగశాలలో శాంతి హెూమం చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మధ్యయుగంలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేవాలయాలను ధ్వంసం చేశారన్నారు. తుగ్లక్ సైన్యం రామప్ప గుడి నుంచి వరంగల్ కోట వరకు అన్నింటినీ దెబ్బతీసిందని చెప్పారు. తాజాగా పునర్నిర్మాణం చేసిన వేయి స్తంభాల గుడి కల్యాణ మండపంలో 132 స్తంభాలు ఏర్పాటు చేసినట్లు కిషన్‌రెడ్డి వివరించారు. కాకతీయుల శిల్ప కళా వైభవం అద్భుతమని కొనియాడారు. ప్రాచీన కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదన్నారు.

కళ్యాణ మండపంలో జరిగిన శివపార్వతుల కళ్యాణంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు.

అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి ఈ చారిత్రిక కట్టడాన్ని పునర్ నిర్మించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమం కొరకు నేను పదవి



చేపట్టిన రెండున్నర సంవత్సరాల నుంచి ఎప్పటికప్పుడు స్థపతులను, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో చర్చిస్తూ దీనిని పూర్తి చేయడమైనది అన్నారు. ఆనాడు కాకతీయులు సాంస్కృతిక, కళా రంగాలు దేవాలయాలు, గొలుసుకట్టు చెరువులు ఎన్నో నిర్మిం చారని అన్నారు. చారిత్రక దేవాలయమైన రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల ఆలయాన్ని 1324వ సంవత్సరంలో నిర్మించారని పేర్కొన్నారు. ఇంతటి చారిత్రక ఆలయంలోని కళ్యాణమండపాన్ని మరలా ఈ సంవత్సరంలో పునర్నిర్మించటం జరిగిందని అన్నారు. దీనిని ఇంకా వెయ్యి సంవత్సరముల వరకు ఉండే విధంగా నిర్మించారని అన్నారు. పునర్నిర్మాణంలో పాలుపంచుకున్న ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు, స్థపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, వరంగల్ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్, స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అడిషనల్ డైరెక్టర్ రీజనల్ డైరెక్టర్ స్థానిక అధికారులు పాల్గొన్నారు

## 'హర హర మహాదేవ శంభో శంకర'

### - శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు...

### - ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

ఎల్లారెడ్డి నియోజకవర్గం, మార్చి 08 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎటు చూసినా భక్తిశ్రద్ధలతో దైవదర్శనానికి విచ్చేసిన భక్తులతో శివాలయాలు కిటకిటలాడాయి. శివనామ స్మరణతో మారుమోగాయి. భక్తులు ఉపవాస దీక్షలతో అత్యంత పవిత్రంగా ఉండి శివాలయాల్లో శివలింగాలకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఎటు చూసినా ఆధ్యాత్మిక పండుగ వాతావరణం నెలకొంది. వేసవి కాలం రావడంతో ఉదయం నుండే శివాలయాల్లో పూజలు చేసేందుకు భక్తులు క్యూ కట్టారు. దీంతో ఎల్లారెడ్డి పట్టణంలోని నీలకంటేశ్వరాలయం







భక్తులతో కిటకిటలాడింది. స్థానిక మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఉదయం సతీసమేతంగా వెళ్లి స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డి పేట్ మండలం తాండూర్ గ్రామ శివారులో గల శ్రీ త్రిలింగేశ్వరాలయంలో మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఆర్డీవో ప్రభాకర్ తో కలిసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండూర్ గ్రామస్తులు ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించిన వాట్సాప్ గ్రూప్ సభ్యులు




మల్కాజిగిరి,ఫిబ్రవరి08,
(ప్రజా కలం ప్రతినిధి)

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మానవసేవే మాధవసేవ వాట్సప్ గ్రూప్ ఆధ్వర్యంలో గ్రూప్ సభ్యులు కేఎల్ రావు సహకారంతో, శుక్రవారం మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ 141 డివిజన్ పరిధిలోని,గౌతమ్ నగర్ చౌరస్తాలో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు చీరలు బహూకరించి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మాట్లాడుతూ సమాజంలో అట్టడుగునా ఉన్న మహిళలకు కూడా గౌరవం దక్కిన రోజే మహిళా దినోత్సవ రోజుకు అర్థం దొరుకుతుందనే సదుద్దేశంతో ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవం రోజున గత 7సంవత్సరాల నుండి జీఎస్ఎంసి పారిశుద్ధ్య కార్మికులను చీరలతో సన్మానిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మానవసేవే మాధవసేవబీ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు,మహమ్మద్ రషీద్,డాక్టర్ సుధాకర్, కొలుముల లక్ష్మణరావు, వెంకటరమణ, దశరథ్,తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి ఎమ్మెల్యే మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు



మల్కాజిగిరి,మార్చి08,(ప్రజా కలం ప్రతినిధి) మహా శివరాత్రి సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గలో గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో మల్లికార్జున నగర్ లో మల్లన్న స్వామి దేవాలయంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వారి సతీమణి మమతా రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వాణి నగర్ లో వినాయక స్వామి దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఈఓ వెంకన్న,చైర్మన్ నర్సింగ్ రావు తీర్థం ప్రసాదాలు అందించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్ సునీత రాము యాదవ్, నాయకులు బద్దం పరుశురాం రెడ్డి,రావుల అంజయ్య, జగదీశ్ గౌడ్, మరుగేష్, వెంకన్న,బైరి అనిల్, మల్లేష్ యాదవ్, కావాలి శ్రీనివాస్,వెంకటయ్య, చిట్టీ బాబు,నగేష్ గౌడ్,ప్రకాష్, అభిబ్,కృష్ణ గౌడ్,ప్రసాద్ యాదవ్,గణేష్ నాయక్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మకు కష్టం వచ్చింది అమ్మను ప్రభుత్వం ఆదుకోదా

మధిర మార్చి 8 ( ప్రజా కలం న్యూస్ )

మధిర ఏడుపదులు వయసులో ఎర్రని ఎండలో కాళ్ల సందున చెప్పును ఒడుపుగా పట్టుకుని ఆరే తో కుట్టు కుట్టు పొందికగా వేస్తూ జానెడు పొట్ట కోసం మహిళా దినోత్సవం రోజున ఆమె పడుతున్న కష్టం చూసి పలువురు



ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు,స్వయాన ఉపముఖ్యమంత్రి ఇంటికి కూత వేటు దూరంలో ఎస్బిఐ బ్యాంకు ప్రక్క సందులో రోడ్డుమీద ఈ సన్నివేశం మీడియా కంట పడింది,వివరాలు ఇలా ఉన్నాయి, మధిర కళామందిరం రోడ్ లోని ఎస్సీ కాలనీకి చెందిన ఏసుపోగు మారతమ్మ (70) సంవత్సరాలు వయసులో చెప్పులు కుడుతూ శ్రమైక జీవన సౌందర్యానికి ఆమె కలికితు రాయి అనవచ్చు,చెప్పులు కుట్టే వృత్తిలో నిత్యం కష్టపడుతూ కుటుంబ భారాన్ని మోస్తున్నారు,ఎండలో ఆమెను పలకరించినప్పుడు తనకు ఉండటానికి కూడా ఇల్లు లేదని ఎన్నో ఏళ్లుగా ఈ వృత్తినే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నానని,అందరూ వచ్చి ఫోటోలు తీసుకుని పోయే వారు మాత్రమే కానీ సాయం చేసే వారు ఎవరూ లేరని ,ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ తమ బ్రతుకులు మారడం లేదని ఆమె నిర్వేదంగా అన్నారు మహిళా చైతన్యం గురించి గొప్పలు చెప్పుకునే మహిళా దినోత్సవం రోజున ఆ అమ్మకు వచ్చిన కష్టాన్ని ప్రభుత్వాలు తీరుస్తాయో లేదో చూద్దాం

## ముస్లిం ఐక సంఘం మధిర మాగ్రీబ్ నమాజ్

మధిర మార్చి 8 ( ప్రజా కలం న్యూస్ )

మధిర మండలము నందు గల దెందుకూరు గ్రామం మస్జిద్ నందు ముస్లిం ఐక్య సంఘం మదిర నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేయనైనది ఈ సమావేశానికి సెంట్రల్ కమిటీ అధ్యక్షులు జనాబ్ మౌలానా షేక్ ముజాహిద్




అధ్యక్షతన సమావేశము ఏర్పాటు చేయనైనది ఈ సమావేశంలో అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ దెందుకూరు మాజీ ఎంపీటీసీ గాలిబ్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గ ముస్లిం ఐక్య సంఘం మధిర, బోనకల్లు ఎర్రుపాలెం ముదిగొండ మండల బాధ్యులు పాల్గొనడం జరిగినది. ఈ సమావేశంలో పై మండలాల తో ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం మరియు రాబోయే కాలానికి చేపట్టవలసిన కార్యక్రమాల గురించి సూచనలు చేయటం జరిగింది సమావేశానంతరం ఈ నెలలో ప్రారంభమయ్యే రంజాన్ మాసం యొక్క సహరి మరియు ఇఫ్తార్ సమయపాలన గోడ మరియు పాకెట్ క్యాలెండర్లను ఆవిష్కరించుట జరిగినది . ఈ సమావేశంలో సెంట్రల్ కమిటీ జనరల్ సెక్రెటరీ షేక్ అబ్దుల్ మజీద్ జాయింట్ సెక్రెటరీ సయ్యద్ కరీం ట్రెజరర్ షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్ మధిర మండల అధ్యక్షులు షేక్ గాని పాషా ఎరుపాలెం మండల అధ్యక్షులు షేక్ బాసిత్ అలీ బోనకల్ మండల అధ్యక్షులు మహబూబ్ పాషా ముదిగొండ మండల ఉపాధ్యక్షులు అబ్దుల పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మధిర శివాలయం వద్ద జాతర పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మధిర మార్చి 8 (ప్రజా కలం న్యూస్ )

మధిర శివాలయం వద్ద 5 రోజులు జరగనున్న మహాశివరాత్రి జాతర సందర్భంగా శ్రీ మృత్యుంజయ స్వామి వారిని దర్శించుకొనుటకు రెండు రాష్ట్రాల



నుంచి అశేష ప్రజానీకం తరలివస్తుంది భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పుణ్యస్నానాలు చేసేందుకు స్నాన ఘట్టాలు, క్యూ లైన్లు మొదలగు వాటిని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంసెట్టి కిషోర్ మరియు మధిర పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించి తగు సూచనలు చేశారు మహాశివరాత్రి సందర్భంగా మధిర శివాలయంకు వచ్చే భక్తుల కోసం సకల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్సిపాలిటీ కౌన్సిలర్లు కోనధని కుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు మధిర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షుడు షేక్ బాజీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పాటిబండ్ల సత్యంబాబు, నిడమనూరి వంశీకృష్ణ, బాలు నాయక్, ఆదిమూలం శ్రీనివాసరావు మొదలవారు పరిశీలించడం జరిగింది

## ఆనంద్ బాగ్ సాయిబాబా ఆలయంలో ఘనంగా శివరాత్రి పూజలు



మల్కాజిగిరి,మార్చి08,(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి ఆనంద్ బాగ్ సాయి బాబా ట్రస్ట్ ఆలయంలో మహాశివరాత్రి మహెూత్సవ సందర్భంగా శుక్రవారం శివాభిషేకం,రాత్రి నూతన అభిషేకం,నూతన వస్త్రాలతో విభూతి అభిషేకం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు,స్థానిక భక్తులు పాల్గొన్నట్లు పూజారి సత్య పండిట్ తెలిపారు.